

దంతాలపల్లి: ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

# డబ్బుంటేనే కాంగ్రెస్‌లో టికెట్

- ప్రజాబలమున్నోళ్లకే బీఆర్ఎస్‌లో చాన్స్
- రెడ్యానాయక్ గెలిస్తే మీరంతా ఎమ్మెల్యేలే..
- నాలాంటి సేవకుడు తెలంగాణలో వెతికినా దొరకడు
- మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలి
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

నర్సింహులపేట/దంతాలపల్లి, అక్టోబర్ 31 : ఇప్పుడున్నది ఒకప్పటి కాంగ్రెస్ కాదని, పైసలున్నవాడికే ఇప్పుడు టికెట్ ఇచ్చే దుస్థితిలో ఉందని బీఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఆయన నర్సింహులపేట మండల కేంద్రంలో, దంతాలపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నా బలం.. బలగమన్నారు. డోర్నకల్ నియోజకవర్గం తనకు దేవాలయమని, ప్రజలే దేవుళ్లుగా భావించే సేవ చేశానన్నారు. కార్యకర్తలు గడపగడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించాలన్నారు. ఇప్పటి వరకు అభ్యర్థి ఎవరో తెలియని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే భవిష్యత్‌లో గోసపడుతామన్నారు. ఈ ఏడాదిలోనే రూ.150కోట్లతో లింక్ రోడ్లు, వాగులపై చెక్‌డ్యాంల కోసం నిధులు విడుదల చేసినట్టు తెలిపారు. నియోజకవర్గంలో 39,600 మందికి పింఛన్లు, 73,500 మంది రైతులకు రైతుబంధు ఇస్తున్నామని, 4 వేల రైతుల కుటుంబాలకు రైతుబీమా, 11 వేల మందికి కల్యాణలక్ష్మి ఇచ్చినట్టు తెలిపారు. నయా పైసా లంచం లేకుండా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాను నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించానని, తనలాంటి సేవకులు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ వెతికినా దొరకరని అన్నారు. నిండు మనసుతో దీవించి తనను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలే ఎమ్మెల్యేలవుతారని చెప్పారు. బూత్‌లవారీగా కమిటీలు వేసుకొని ప్రతి ఇంటికి రెండు, మూడు సార్లు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. చివరిసారిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నానని, అవకాశం బ్రహ్మాండంగా అభివృద్ధి చేయడంతోపాటు కార్యకర్తలను కాపాడుకుంటానన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో తెలియదని, రోజుకో వ్యక్తి పేరు తెరపైకి వస్తున్నదన్నారు. పేరు, ఊరులేని నేతలను నమ్మితే నట్టేట మునగడం ఖాయమన్నారు. రైతులకు 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలో.. 24 గంటలు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో ప్రజలే ఆలోచించాలన్నారు. నర్సింహులపేటలో మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, నాయకులు టేకుల యాదగిరిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శంకర్‌గౌడ్, గుగులోత్ రవి, బండ భిక్షంరెడ్డి, సర్వర్‌పాషా, సంజీవరెడ్డి, రమేశ్, సర్పంచ్, ఎంపీటీసీలు మధురెడ్డి, రజితారెడ్డి, అనిల్, కాలు, వెంకటేశ్వర్లు, సురేశ్, యాకన్న, రామన్న, చంద్రశేఖర్, వీరన్న, నర్సింహారెడ్డి, లింగారెడ్డి, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, విక్రమ్, దంతాలపల్లిలో జడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు ధర్మరాపు వేణు, రైతుబంధు సమితి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకుడు గౌతమ్‌రెడ్డి, తొర్రూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిశోర్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు గీర్వాణి, సోషల్ మీడియా అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.



కోబల్‌తండాలో జనంతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తరలివచ్చిన జనం

# మోసపోతే గోసపడుతం

- బీఆర్ఎస్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- మానుకోటను ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దుతా..
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- గూడూరు మండలంలో ఊరూరా జన నీరాజనం
- మంగళ హారతులతో మహిళల ఘన స్వాగతం

గూడూరు, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గ్రామ గ్రామాన ప్రజలు జననీరాజనం పలుకుతున్నారు. తండాలు, గూడేలు, గ్రామాల్లో కలియతిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ చేసిన మంచిని వివరిస్తుండగా, ప్రజలు ఆయనను మనసారా దీవిస్తున్నారు. నీ వెంటే మేము ఉంటామంటూ భరోసానిస్తున్నారు. మంగళవారం ఆయన గూడూరు మండలంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయన కొత్తగూడ మండలంలోని గుంజేడు గ్రామంలోని ముసలమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసి, ప్రచారాన్ని ప్రారంభించారు. లక్ష్మణ్‌తండా నుంచి చిన్నఎల్లాపురం, భూపతిపేట, సీతానగరం, వెంగంపేట, కోబల్‌తండా, మూడుగుడిసెలలైన్‌తండా, మర్రిమిట్ట, బందాలగడ్డ, లైన్‌తండాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాయన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి కల్యాణలక్ష్మి, రైతులకు రైతుబీమా, రైతుబంధు, సాగు నీరు, వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగు నీరు, 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. వచ్చే ప్రభుత్వంలో పేదవాళ్లకు సన్నబియ్యం, దశలవారీగా రైతుబంధు రూ.16వేలు, పింఛన్లు రూ.5 వేలు ఇస్తామని తెలిపారు. కొన్ని వలస పక్షుల గురించి ప్రజలు ఆలోచించొద్దని, వారి మాయమాటలు నమ్మి మోసపోతే భవిష్యత్‌లో గోస పడుతామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి గెలిచి మానుకోటను బంగారు కోట తీర్చిదిద్దుతానన్నారు. ఇప్పటికే ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చామని, మళ్లీ గెలిస్తే ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తానని, పాలేరుగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బీరవల్లి భరత్ కుమార్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ కాసీం, మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్‌రావు, సర్పంచ్‌లు ముక్కా లక్ష్మణ్‌రావు, సుధాకర్‌రావు, డీఎస్ బాలూనాయక్, ఆవుల కవితాఅశోక్, పూజా రమేశ్, మూడు కమలాశ్రీనివాస్, కట్ల విష్ణుభవాని, ఆవుల కవితాఅశోక్, ఎంపీటీసీలు బోడ కిషన్, రమామనోహన్‌రెడ్డి, కవితాభాస్కర్, బాలరాజు, ఉప సర్పంచ్ నాగరాజు, నాయకులు నూకల సురేందర్, నర్సింహా, ఆకుల రమేశ్, మారెల్లి శోభన్‌బాబు, కోడి రవి, కాల్వాని వేణుమాధవ్‌రెడ్డి, బాలరాజు, కతార్‌సింగ్, యశ్‌పాల్‌రెడ్డి, చీదురు వెంకన్న, హుస్సేన్, కిషన్‌నాయక్, ధావూ, హరీశ్, ఎల్లయ్య, విజయ్, సమ్మక్క, శివ, నవీన్, హరీశ్ పాల్గొన్నారు.



డప్పు దరువుతో డ్యాన్స్ చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

# ఘనంగా తెప్పోత్సవం

గార్ల, అక్టోబర్ 31: మద్రిగూడెం వేటవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలోని కోనేరులో స్వామి వారి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం స్వామివారి కల్యాణం అనంతరం మూడోరోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేటవేంకటేశ్వర స్వామి తెప్పోత్సవాన్ని నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరులో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, విజయవాడ, సూర్యాపేట, నల్లగొండ, ఇల్లందు నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి నందనం కవిత, ఆలయ చైర్మన్ అమర్‌చంద్, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రాణి, నరేందర్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, ఎంపీపీ మూడు శివాజీ, జడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి, సర్పంచ్‌లు బన్సీలాల్, భూక్యా బుజ్జి, రమేశ్‌బాబు, వెంకటరామయ్య, శ్రీనివాసగుప్తా, కుటుంబరావు, ఆలయ అర్చకులు రామస్వామి, శేషస్వామి, అచ్యుత్‌స్వామి, వెంకటాచల స్వామి పాల్గొన్నారు.



తెప్పోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

# చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

**తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి సరిత**




నెల్లికుదురు గెస్ట్‌హౌస్‌లో మాట్లాడుతున్న తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత

నెల్లికుదురు, అక్టోబర్ 31 : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత అన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని గెస్ట్‌హౌస్‌లో మంగళవారం రాత్రి స్థానికులకు న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ.. రైతులు ఎరువుల దుకాణాల్లో ఎరువులు, విత్తనాలు కొనేటప్పుడు చట్టాలకు లోబడి కొనుగోలు చేయాలని, అనవసరమైన గొడవలకు పోయి కేసుల పాలుకావొద్దన్నారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో ఫొటోలు మార్ఫింగ్ చేయడం, ఒకరు పంపిన సందేశాన్ని మార్చి మళ్లీ పోస్టు చేయడం, వివాదాస్పద వ్యాఖ్యలను వాట్సాప్, ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో పోస్టు చేయొద్దన్నారు. 18 ఏళ్ల వయసు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. మీరు పెద్ద బహుమతి గెలుచుకున్నారు..., మీ ఆధార్, బ్యాంకు ఖాతా నంబర్లు పంపండంటూ వచ్చే ఫేక్ కాల్స్ లిఫ్ట్ చేయొద్దన్నారు. ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ప్రలోభాలకు గురవ్వొదని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ని సందర్శించి, విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలు కావొద్దని సూచించారు. సోషల్ మీడియాలో మంచిని గ్రహించి, చెడును వదిలేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బానోత్ లాలు, వైస్ ప్రెసిడెంట్ అశోక్, లాయర్లు ఎల్ శ్రీనివాస్, కృపావతి, ఎం నాగరాజు, గౌస్, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.